నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
02.
nipuna
Every Wednesday Free Supplement
4 సెప్టెంబర్ 2024
పేజీలు 8

**పుష్పక్ హ్యాట్రిక్ సక్సెస్**

పునర్వినియోగ వాహకనౌక 'పుష్పక్' ల్యాండింగ్ సామర్థ్యాన్ని మూడోసారి విజయవంతంగా పరీక్షించినట్టు ఇస్రో ప్రకటించింది. కర్ణాటకలోని చిత్రదుర్గ ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఏటీఆర్) వద్ద జూన్ 23న ఉదయం 7.10 గంటలకు చివరిగా మూడోసారి విజయవంతంగా పరీక్షించారు. దీనిలో భాగంగా ముందుగా వాయుసేనకు చెందిన చినూక్ హెలికాప్టర్ ద్వారా రన్‌వేకు 45. కి.మీ. దూరంలో, గగనతలంలో 4.5 కి.మీ. ఎత్తు నుంచి పుష్పక్‌ను వదిలిపెట్టారు.

# 2021-22 ప్రకారం రాష్ట్రంలో సగటు కమతాల పరిమాణం?

**గ్రూప్స్ ప్రత్యేకం**
**ఎకానమీ**

**1. తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం-2024 ప్రకారం కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. SRS (Sample Registration System) 2018 ప్రకారం దేశంలో 97, తెలంగాణ రాష్ట్రంలో 43 ప్రసూతి మరణాల సంఖ్య నమోదయ్యాయి
బి. ఎస్ఆర్ఎస్ 2020 ప్రకారం దేశంలో 28, తెలంగాణలో 21గా శిశు మరణాల రేటు నమోదయ్యింది
సి. ఎస్ఆర్ఎస్ 2020 ప్రకారం దేశంలో 2, తెలంగాణలో 1.5గా సంతానోత్పత్తి రేటు నమోదయ్యింది
డి. ఎన్ఎఫ్‌హెచ్ఎస్ (నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే) ప్రకారం దేశంలో 88.6 శాతం, తెలంగాణలో 97 శాతంగా సంస్థాగత డెలివరీలు నమోదయ్యింది
1) ఎ, డి 2) బి, సి, డి
3) బి, డి 4) అన్నీ సరైనవే

**2. 2024-25 సంవత్సరంలో ఏ జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలలు మంజూరు చేయలేదు?**
ఎ. ములుగు బి. నారాయణపేట
సి. జోగులాంబ గద్వాల
డి. జయశంకర్ ఇ. పెద్దపల్లి
1) డి, ఇ 2) ఎ, బి, సి
3) బి, సి, డి 4) ఎ, ఇ

**3. తెలంగాణలో ఏ ప్రాంతంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థలు ఉన్నాయి?**
ఎ. బోథ్ బి. భద్రాచలం సి. ఉట్నూర్
డి. ఏటూరు నాగారం ఇ. మన్ననూర్
ఎఫ్. దేవరకొండ
1) ఎ, బి, సి, ఇ 2) అన్నీ
3) ఎ, బి, డి, ఇ 4) ఎ, ఎఫ్

**4. 2024, జూన్ 12 నాటికి ఉద్యమ్ పోర్టల్‌లో అత్యధికంగా సూక్ష్మ తరహా పరిశ్రమలు నమోదైన మూడు జిల్లాలను గుర్తించండి?**
ఎ. హైదరాబాద్
బి. రంగారెడ్డి
సి. మేడ్చల్-మల్కాజిగిరి
డి. నల్లగొండ ఇ. నిజామాబాద్
1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, ఇ

**5. 2024, జూన్ 12 నాటికి ఉద్యం పోర్టల్‌లో అల్పంగా నమోదైన చిన్న తరహా పరిశ్రమల మూడు జిల్లాలను గుర్తించండి?**




ఎ. ములుగు బి. నారాయణపేట
సి. జయశంకర్ డి. కుమ్రంభీం
ఇ. రాజన్న సిరిసిల్ల
1) ఎ, సి, డి 2) ఎ, బి, డి
3) ఎ, బి, ఇ 4) ఎ, బి, సి

**6. 2023-24లో తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత ధరల వద్ద జీఎస్‌డీపీలో ప్రాథమిక రంగంలోని ఉప రంగాల వారీ వృద్ధి రేటు అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. పంటలు బి. పశు సంపద
సి. అడవులు డి. మత్స్య సంపద
ఇ. గనులు
1) ఇ, డి, ఎ, బి, సి 2) ఇ, ఎ, బి, సి, డి
3) డి, ఇ, బి, సి, ఎ 4) ఎ, బి, సి, డి, ఇ

**7. 2023-24లో తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత ధరల వద్ద జీఎస్‌డీపీలో ద్వితీయ రంగంలోని ఉప రంగాల వారీ వృద్ధి రేటు ఆరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. తయారీ రంగం
బి. విద్యుత్, గ్యాస్, నీటిపారుదల
సి. నిర్మాణం
1) ఎ, బి, సి 2) సి, బి, ఎ
3) బి, ఎ, సి 4) ఎ, సి, బి

**8. 2022-23లో ప్రస్తుత ధరల వద్ద తెలంగాణ స్థూల జిల్లా దేశీయ ఉత్పత్తి అత్యధికంగా ఉన్న మొదటి జిల్లాలను గుర్తించండి?**
ఎ. రంగారెడ్డి బి. హైదరాబాద్
సి. సంగారెడ్డి
డి. మేడ్చల్ మల్కాజిగిరి
1) బి, ఎ, సి 2) బి, ఎ, డి
3) ఎ, బి, సి 4) బి, సి, డి

**9. 2022-23లో ప్రస్తుత ధరల వద్ద తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం తక్కువగా ఉన్న మూడు జిల్లాలను గుర్తించండి?**
ఎ. వికారాబాద్
బి. కుమ్రంభీం ఆసిఫాబాద్
సి. రాజన్న సిరిసిల్ల డి. జగిత్యాల
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) బి, ఎ, డి

**10. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. పీరియడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) 2022-23 ప్రకారం దేశంలో వ్యవసాయ రంగంలో ఉపాధి పొందిన వారి శాతం- 45.8
బి. పీఎల్ఎఫ్ఎస్-2022-23 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ఉపాధి పొందిన వారి శాతం- 47.3
సి. పీఎల్ఎఫ్ఎస్-2022-23 ప్రకారం దేశంలో పారిశ్రామిక రంగంలో ఉపాధి పొందుతున్న వారి శాతం- 25.3
డి. పీఎల్ఎఫ్ఎస్ 2022-23 ప్రకారం తెలంగాణలో పారిశ్రామిక రంగంలో ఉపాధి పొందుతున్న వారి శాతం- 19.7
1) ఎ, సి, డి 2) ఎ, బి, సి, డి
3) బి, సి, డి 4) ఎ, డి

**11. 11వ వ్యవసాయ గణన 2021-22 ప్రకారం రాష్ట్రంలో అత్యధిక సగటు భూ కమతాలు గల మొదటి మూడు జిల్లాలను గుర్తించండి?**
ఎ. ఆదిలాబాద్
బి. కుమ్రంభీం ఆసిఫాబాద్
సి. భద్రాద్రి కొత్తగూడెం
డి. జోగులాంబ గద్వాల
ఇ. నారాయణపేట
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) ఎ, సి, ఇ

**12. 11వ వ్యవసాయ గణన 2021-22 ప్రకారం రాష్ట్రంలో సగటు కమతాల పరిమాణం ఎంత?**
1) 0.91 హెక్టార్లు 2) 0.90 హెక్టార్లు
3) 0.89 హెక్టార్లు 4) 0.92 హెక్టార్లు

**13. 2021-22 ప్రకారం రాష్ట్రంలో సామాజిక వర్గాల వారీగా భూ కమతాల శాతాన్ని అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. షెడ్యూల్డ్ కులాలు బి. షెడ్యూల్డ్ తెగలు
సి. సంస్థాగత డి. ఇతర వర్గాలు
1) ఎ, బి, సి, డి 2) డి, బి, సి, ఎ
3) డి, బి, ఎ, సి 4) బి, సి, ఎ, డి

**14. కింది వాటిని జతపర్చండి. (2022-23 సంవత్సరం ఆధారంగా)**

| విస్తీర్ణం | శాతం |
|---|---|
| ఎ. నికర సాగు భూమి | 1. 52.61 |
| బి. అటవీ భూమి | 2. 24.7 |
| సి. వ్యవసాయేతర భూమి | 3. 7.62 |
| డి. బీడు భూమి | 4. 5.78 |
| ఇ. బంజరు భూమి | 5. 5.42 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
2) ఎ-1, బి-2, సి-5, డి-3, ఇ-4
3) ఎ-1, బి-2, సి-3, డి-5, ఇ-4
4) ఎ-1, బి-2, సి-4, డి-5, ఇ-3

**15. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. తెలంగాణ సాధారణ వర్షపాతం 919 మి.మీ.
బి. 2023-24లో రాష్ట్ర సాధారణ వర్షపాతం 994.8 మి.మీ.గా నమోదయ్యింది
సి. 2023-24లో రాష్ట్ర సాధారణ వర్షపాతం కంటే 12 శాతం ఎక్కువగా నమోదయ్యింది
1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, సి

**16. 2022-23లో వానకాలంలో పంటలను మొత్తం స్థూల విత్తన విస్తీర్ణ శాతాన్ని జతపర్చండి?**

| పంట | విత్తన విస్తీర్ణంలో శాతం |
|---|---|
| ఎ. వరి | 1. 44.30 |
| బి. పత్తి | 2. 34.08 |
| సి. మొక్కజొన్న | 3. 4.23 |
| డి. కందులు | 4. 3.83 |
| ఇ. సోయాబీన్ | 5. 3.39 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
2) ఎ-1, బి-3, సి-2, డి-4, ఇ-5
3) ఎ-2, బి-1, సి-3, డి-4, ఇ-5
4) ఎ-1, బి-2, సి-5, డి-3, ఇ-4

**17. 2023-24లో తెలంగాణ రాష్ట్రంలో సరకుల ఎగుమతి ఎక్కువ వాటా కలిగిన వాటిని అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. ఔషధ ఉత్పత్తులు
బి. సేంద్రీయ రసాయనాలు
సి. విమానాలు, అంతరిక్ష నౌకలు, విడిభాగాలు
డి. విద్యుత్ యంత్రాలు, పరికరాలు
ఇ. అణు రియాక్టర్లు, బాయిలర్లు
1) ఎ, బి, డి, ఇ, సి 2) ఎ, బి, సి, డి, ఇ
3) ఎ, ఇ, బి, సి, డి 4) ఎ, డి, బి, సి, ఇ

**18. 2023-24లో తెలంగాణ నుంచి మొత్తం ఎగుమతుల్లో అత్యధిక శాతం ఎగుమతులు చేస్తున్న మొదటి మూడు దేశాలను గుర్తించండి?**
1) యూఎస్ఏ, యూఏఈ, సౌదీ అరేబియా
2) యూఏఈ, యూఎస్ఏ, చైనా
3) యూఎస్ఏ, సౌదీ అరేబియా, యూఏఈ
4) యూఎస్ఏ, యూఏఈ, చైనా

**19. 2023-24 నాటికి తెలంగాణ సగటు రహదారి సాంద్రత ఎంత?**
1) 100 చదరపు కిలోమీటర్లకు 98.8 కి.మీ.
2) 100 చదరపు కిలోమీటర్లకు 96.8 కి.మీ.
3) 100 చదరపు కిలోమీటర్లకు 99.8 కి.మీ.
4) 100 చదరపు కిలోమీటర్లకు 93.8 కి.మీ.

**20. 2023-24లో జిల్లాల వారీ రహదారి సాంద్రత ఎక్కువగా ఉన్న మూడు జిల్లాలను గుర్తించండి?**
1) హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి
2) హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి
3) హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి
4) హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, కరీంనగర్

**21. 2024, మార్చి నాటికి టీజీఎస్ఆర్టీసీకి సంబంధించి సరైనవి గుర్తించండి?**
ఎ. బస్సు డిపోల సంఖ్య- 96
బి. బస్సు స్టేషన్ల సంఖ్య- 364
సి. బస్సుల సంఖ్య- 9094
డి. ఉద్యోగుల సంఖ్య- 41,958
ఇ. ఆక్యుపెన్సీ రేషియో- 91.99 శాతం
1) అన్నీ సరైనవే 2) బి, సి, డి, ఇ
3) బి, డి, ఇ 4) ఎ, సి, డి, ఇ

**22. 2023-24 నాటికి రాష్ట్రంలో గృహ రంగ కనెక్షన్లు అత్యధిక శాతం గల మూడు జిల్లాలను గుర్తించండి?**
1) మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్
2) మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, రంగారెడ్డి
3) మేడ్చల్ మల్కాజిగిరి, కుమ్రంభీం ఆసిఫాబాద్, హైదరాబాద్
4) మేడ్చల్ మల్కాజిగిరి, కుమ్రంభీం ఆసిఫాబాద్, రంగారెడ్డి

**23. 2023-24 నాటికి జిల్లాల వారీగా రహదారి సాంద్రత తక్కువగా ఉన్న మూడు జిల్లాలను గుర్తించండి?**
1) ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్‌కర్నూలు
2) ములుగు, నాగర్‌కర్నూలు, భద్రాద్రి కొత్తగూడెం
3) ములుగు, నాగర్‌కర్నూలు, కుమ్రంభీం ఆసిఫాబాద్
4) ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, కుమ్రంభీం ఆసిఫాబాద్

**24. 2023-24 నాటికి వ్యవసాయ రంగం అత్యధిక విద్యుత్ కనెక్షన్ల శాతంగా ఉన్న మూడు జిల్లాలను గుర్తించండి?**
1) నాగర్‌కర్నూలు, మెదక్, నల్లగొండ
2) నాగర్‌కర్నూలు, నల్లగొండ, మెదక్
3) నాగర్‌కర్నూలు, మెదక్, జనగామ
4) నాగర్‌కర్నూలు, జనగామ, మెదక్

**25. 2024-25 తెలంగాణ బడ్జెట్‌కు సంబంధించి సరైనవి గుర్తించండి?**
ఎ. ఈ బడ్జెట్‌ను శాసనసభలో 2024, జూలై 25న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టారు
బి. ఈ బడ్జెట్‌ను శాసన మండలిలో 2024, జూలై 25న శ్రీధర్ బాబు ప్రవేశ పెట్టారు
సి. మొత్తం వ్యయం అంచనా- రూ. 2,91,159 కోట్లు
1) ఎ, బి 2) బి, సి
3) సి 4) ఎ, బి, సి

**26. 2024-25లో తెలంగాణ రెవెన్యూ రాబడులను అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. కేంద్ర పన్నుల్లో వాటా
బి. పన్నుల ఆదాయం
సి. పన్నేతర ఆదాయం డి. గ్రాంట్లు
1) ఎ, బి, సి, డి 2) బి, సి, ఎ, డి
3) బి, సి, డి, ఎ 4) బి, డి, ఎ, సి

**27. 2023-24లో భారతదేశ జీడీపీలో ప్రస్తుత ధరల వద్ద తెలంగాణ రాష్ట్ర జీఎస్‌డీపీ వాటా ఎంత?**
1) 5 శాతం 2) 4.9 శాతం
3) 4.8 శాతం 4) 5.1 శాతం

**28. 2023-24లో తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ధరల ప్రకారం తలసరి ఆదాయం ఎంత?**
1) 3,40,299 2) 3,45,299
3) 3,55,299 4) 3,47,299

**29. 2023-24లో భారతదేశ ప్రస్తుత ధరల వద్ద తలసరి ఆదాయం ఎంత?**
1) 1,83,236 2) 1,80,236
3) 1,85,236 4) 1,90,236

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-1, | 3-3, | 4-1, |
| 5-4, | 6-3, | 7-1, | 8-3, |
| 9-3, | 10-2, | 11-1, | 12-3, |
| 13-3, | 14-1, | 15-3, | 16-1, |
| 17-2, | 18-4, | 19-1, | 20-2, |
| 21-2, | 22-3, | 23-1, | 24-3, |
| 25-4, | 26-2, | 27-1, | 28-4, |
| 29-1. | | | |



పన్నాల
శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్